క్లుప్తంగా

పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ



పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న అధికారులు

ఉరవకొండ: సీజనల్ జ్వరాలు విజృంభిస్తున్న తరుణంలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణస్వామి పీహెచ్‌సీ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం రాకెట్ల పీహెచ్‌సీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల రాకెట్లలో డెంగీతో ఓ చిన్నారి మృతి చెందాడు. దీంతో సిబ్బందితో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. వైద్యాధికారి వెంకటేష్ నాయక్, మలేరియా సబ్ యూనిట్ అధికారి భత్తుల కోదండరామిరెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మహ్మద్‌షఫీ పాల్గొన్నారు.

అక్షరాస్యతతోనే అభివృద్ధి



బహుమతులు ప్రదానం చేస్తున్న అతిథులు

రాయదుర్గంటౌన్: మానవహక్కులు, స్వేచ్ఛ, సామాజాభివృద్ధితోపాటు వివక్షలేని సమాజ నిర్మాణానికి అక్షరాస్యత అవసరమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం నిర్వహించారు. కమిషనర్ దివాకర్‌రెడ్డి, ఎంఈఓ-2 వెంకటరమేష్, కౌన్సిలర్లు శారదదేవి, గౌని లావణ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో ఎదుట నిరసన

ఉరవకొండ: స్థానిక డిపో మేనేజర్ నూతన డిజిటల్ చార్టు వేడయంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఎర్రబ్యాడ్జీలతో కార్మిక పరిషత్ నాయకులు సోమవారం ఆందోళన చేశారు. కార్మిక పరిషత్ అసోసియేషన్ డిపో కార్యదర్శి వెంకటేష్, మోపిడి రామాంజనేయులు మాట్లాడారు. ఉరవకొండ డిపోలో రెండేళ్లుగా డిజిటల్ చార్టు వేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. డిపో మేనేజర్ డిజిటల్ చార్టు వేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు.

వైద్య కళాశాల ప్రైవేటీకరణ ఆపాలి

కళ్యాణదుర్గం రూరల్: ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్‌లో ఏఐఎస్ఎఫ్ నాయకులు కూటమి పాలననూ విమర్శిస్తూ నిరసన తెలిపారు. నాయకులు మాట్లాడుతూ గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 17 వైద్య కళాశాలల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదిస్తే అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 14 వైద్య కళాశాలలకు శంకుస్థాపన చేసి పేద, మధ్య తరగతి వారికి ఉన్నత మైన చదువులను చేరువచేశారన్నారు. కూటమి ప్రభుత్వం నిర్ణయం సరికాదన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు హర్షవర్ధన్, రజిని కుమార్, బాలు, శశి మున్న, శాంత కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటన అడ్డుకుంటాం

రాయదుర్గంటౌన్: జిల్లా కేంద్రంలో ఈనెల 10న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనను అడ్డుకుంటామని జీవీఎస్ఎస్ రాయదుర్గం డివిజన్ అధ్యక్షుడు హరినాయక్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. సుగాలిప్రీతి నిందితులను శిక్షించడంలో చంద్రబాబు ప్రభుత్వం వైఫలమైందన్నారు. ఈ కేసు ఏమాత్రం పట్టించుకోకపోవడాన్ని చూస్తే గిరిజనులపై చంద్రబాబుకు ఉన్న ప్రేమ ఏపాటిదో అర్థమవుతుందన్నారు. మరోవైపు గిరిజన మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారులను అరికట్టడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారన్నారు.

ఎన్‌సీసీ శిక్షణ ప్రారంభం



మాట్లాడుతున్న క్యాంప్ కమాండర్ చైతన్య రెడ్డి

కూడేరు: మండలంలోని బ్రాహ్మణపల్లి వద్ద ఉన్న ఎన్‌సీసీనగర్‌లో సోమవారం సీఏటీసీ-11వ ఎన్‌సీసీ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవం సందర్భంగా క్యాంప్ కమాండర్ చైతన్య రెడ్డి క్యాడెట్లనుద్దేశించి మాట్లాడారు. ఎన్‌సీసీ సర్టిఫికెట్లతో ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీల్లో, ఉద్యోగాల్లో రిజర్వేషన్ సదుపాయం ఉంటుందన్నారు. శిక్షణతో మంచి భవిష్యత్‌ను పొందుతారని ఆయన తెలిపారు. శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన క్యాడెట్లకు సూచించారు. కార్యక్రమంలో కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల నుంచి 400 మంది క్యాడెట్లు, ఎన్‌సీసీ అధికారులు సుధీర్, అనిల్, గోవింద్, దేవమ్మ, పవన్ కుమార్, ప్రసాద్, అప్పారావు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పేదింట ఉడకని కందిపప్పు

- ఏడాదిగా ఎదురుచూస్తున్న కార్డుదారులు
- జగనన్న ప్రభుత్వంలో పక్కాగా కందిపప్పు సరఫరా



ఉరవకొండ రూరల్: కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పేదలకు అందించే నిత్యావసర సరుకుల్లోనూ కోత విధించింది. ఏడాది కాలంగా కందిపప్పు సరఫరా కోసం కార్డుదారులు ఎదురుచూస్తున్నారు. జగనన్న ప్రభుత్వంలో రేషన్ దుకాణాల్లో బియ్యం, కందిపప్పు, చక్కెర కూడా కార్డుదారులకు సక్రమంగా అందించేవారు. ప్రస్తుత ప్రభుత్వం కందిపప్పు సరఫరాను నిలిపివేయడంతో పేదలు ప్రైవేట్ కిరాణాషాపుల్లో అధిక ధరకు కొనుగోలు చేయలేక అవస్థలు పడుతున్నారు. ఉరవకొండ మండల వ్యాప్తంగా 64 రేషన్ షాపులు ఉన్నాయి. అందులో 23 వేల రేషన్ కార్డుదారులు ఉన్నారు. ప్రస్తుతం నిత్యావసరాల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో కందిపప్పు రేషన్ షాపుల్లో దొరకపోవడంతో పేద మధ్యతరగతి కుటుంబాలపై అధిక భారం పడుతోంది. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో కందిపప్పు రూ.120 నుంచి రూ. 150 ఉంది. దీంతో సామాన్య కుటుంబాల ప్రజలు కందిపప్పు కొనలేని పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వం సరఫరా చేసిన విధంగా ప్రతి కార్డు దారుడికి కిలో కందిపప్పు అందించాలని కోరుతున్నారు. డీలర్ల వద్ద వాకాబు చేస్తున్నా.. సరైన సమాధానం లేకపోవడంతో ఆవేదన చెందుతున్నారు. కొందరు కార్డుదారులు బియ్యం ఒకటి ఇస్తే ఏం చేసుకోవాలి, కుటుంబానికి సరపడా కందిపప్పు అందించాలని డీలర్ల దగ్గర నిట్టూరుస్తున్నారు. ఏడాదిగా కందిపప్పు సరఫరా కోసం ఎదురుచూస్తున్న రేషన్ కార్డు వినియోగదారులకు ఈ నెల కూడా నిరాశ తప్పలేదు. గత ప్రభుత్వం రేషన్ షాపుల్లో బియ్యంతో పాటు కందిపప్పు, చక్కెర కూడా ఇచ్చేవారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కందిపప్పు సరఫరాను గాలికి వదిలేసింది. దీంతో లబ్ధిదారులు తీవ్ర నిరాశ చెందుతున్నారు.

ప్లేటు ఫిరాయించారు..



రేషన్ షాపుల్లో కందిపప్పు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అధికారంలోకి వచ్చాక ప్లేటు ఫిరాయించారు. నిత్యావసర సరుకు అయిన కందిపప్పు రేషన్ కార్డుదారులకు అందించడం ప్రభుత్వ బాధ్యత. పేదలకు అవసరమైన కందిపప్పును రేషన్ దుకాణాలకు అందజేసి, పేదలకు పంపిణీ చేయాలి.

– ఈడిగ ప్రసాద్ , వైస్ ఎంపీపీ, ఉరవకొండ

లేదంటే ఎలా..?



రేషన్ షాపుల్లో బియ్యం, చక్కెర మాత్రమే ఇస్తున్నారు. కందిపప్పు అడిగితే ప్రభుత్వం నుంచి రాలేదని, లేదని డీలర్లు చెబుతున్నారు. గతంలో కిలో కందిపప్పు రూ.70 కే ఇచ్చేవారు. దీంతో కుటుంబాలకు కొంత ఊరట కలిగేది. ప్రభుత్వ పెద్దలు చొరవ చూపి పేద కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

– నాగప్ప, వెలిగొండ

అన్నదాత పోరు ర్యాలీ విజయవంతం చేయండి

- కళ్యాణదుర్గం, ఉరవకొండ సమన్వయకర్తలు తలారి రంగయ్య, విశ్వ



తలారి రంగయ్య, మాజీ ఎంపీ



వై.విశ్వేశ్వరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం: యూరియా కొరత, రైతుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కళ్యాణదుర్గంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మంగళవారం తలపెట్టిన 'అన్నదాత పోరును విజయవంతం చేయాలని పార్టీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉదయం 10 గంటలకు స్థానిక వాల్మీకి సర్కిల్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ ఉంటుందన్నారు. అనంతరం రైతుల సమస్యలపై పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీఓకు అందజేయనున్నట్లు తెలిపారు. ర్యాలీకి నియోజకవర్గంలోని ఐదు మండలాలతో పాటు బెళుగుప్ప మండల రైతులు కూడా పాల్గొనాలన్నారు. రైతులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని సూచించారు.

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని విట్లంపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు దొణస్వామి చౌదరిని మాజీ ఎంపీ తలారి రంగయ్య సోమవారం పరామర్శించారు. అనారోగ్యంతో దొణస్వామి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్లు గోళ్లసూరి, చంద్రశేఖర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మల్లాపురం మల్లి, మున్సిపల్ విభాగం దొడగట్ట మురళి, వికలాంగుల విభాగం పాతలింగ, మల్లి, తదితరులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో యూరియా అందించాలి

ఉరవకొండ: రైతులకు పూర్తి స్థాయిలో యూరియా అందించే వరకు ఉద్యమం కొనసాగుతుందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో గుంతకల్లు ఆర్‌డీఓ కార్యాలయం వద్ద జరిగే అన్నదాత పోరును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గుంతకల్లులోని మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం భారీ ర్యాలీగా ఆర్‌డీఓ కార్యాలయానికి వెళ్లనున్నట్లు తెలిపారు. యూరియా సహా అవసరమైన ఎరువులు రైతులకు అందించడంలో కూటమి సర్కారు పూర్తిగా విఫలమైందన్నారు. యూరియా బ్లాక్ మార్కెట్ తరలుతున్నా ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. ప్రభుత్వం దిగి వచ్చి రైతులకు పూర్తి స్థాయిలో యూరియా అందించే వరకూ ఉద్యమం కొనసాగుతుందన్నారు.

బాబును నమ్మి ఓట్లేసి నిండా మునిగాం



సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీస్తున్న మెట్టు గోవిందరెడ్డి



రాయదుర్గంలో కూటమి ప్రభుత్వ మోసాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

కణేకల్లు: చంద్రబాబునాయుడు హామీలను నమ్మి ఓట్లేసి హామీలను నెరవేర్చకుండా మోసం చేశాడని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఎదుట మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని ఆదిగానిపల్లి, రచ్చుమర్రి, గంగలాపురం గ్రామాల్లో ×బాబూ ష్యూరిటీ... మోసం గ్యారెంటీ¤ కార్యక్రమం జరిగింది. బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి హళ్లి నాగరాజు, ఎంపీటీసీ మారెన్న, వైస్ సర్పంచు హనుమంతు, స్థానిక నాయకులు గోపాల్, గురుస్వామిలతో కలిసి మెట్టు వివిధ కాలనీల్లో పర్యటించారు. కూటమి పాలనలో సంక్షేమ పథకాలు అందుతున్నాయా? అని ఆరా తీశారు. పథకాలు ఏ ఒక్కటీ పూర్తిగా వర్తించడంలేదని స్థానికులు తెలిపారు. ఉచిత సిలిండర్లు కూడా అందడంలేదని ఆనందమ్మ, విశాలమ్మ, సువర్ణమ్మ, శంకరమ్మ, శివమ్మ తెలిపారు. టీడీపీ నేతలు ఎన్ని చెప్పినా ఇకపై నమ్మమని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధిచెబుతామని మహిళలు స్పష్టం చేశారు. 2014లో ఒకసారి, 2024లో మరోసారి బాబూని నమ్మి మోసపోయామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీకి ఓటుతో బుద్ధిచెబుతామన్నారు.

సూపర్ సిక్స్ కాదు... సూపర్ చీట్ :

ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చకపోగా.. సూపర్‌సిక్స్.. సూపర్‌హిట్ సభలు నిర్వహించడం సరికాదని సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి మండిపడ్డారు. ఏం చేశారని సూపర్ సిక్స్... సూపర్ హిట్ సంబరాలు చేసుకుంటున్నారని టీడీపీ నేతలను ఆయన ప్రశ్నించారు. ఏ ఒక్క పథకమూ సక్రమంగా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. చంద్రబాబు పాలనపై ప్రజలు ఛీ కొడుతున్నారన్నారు. స్మార్టు మీటర్లు, కరెంటు చార్జీల పెంపు, యూరియా కొరత లాంటి సమస్యలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతువిభాగం రాష్ట్ర కార్యదర్శి ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉషారాణి, జెడ్పీ సభ్యులు డి.పద్మావతి, వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి పాటిల్ చెన్నకేశవరెడ్డి, ఉపాధ్యక్షులు మారెంపల్లి మారెన్న, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు పైనేటి తిమ్మప్ప చౌదరి, వివిధ అనుబంధ సంఘాల నేతలు ఆలూరు చిక్కణ్ణ, ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, వేమన, ఆర్కే బద్రీ, పాటిల్ గోవర్ధన్‌రెడ్డి, భీమిరెడ్డి, స్థానిక నాయకులు చిన్న వెంకటేశులు, మణి, సుధాకర్, చిక్కణ్ణ, రామాంజినేయులు, పెద్దన్న, గంగలాపురం ముత్త, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనలో అన్నివర్గాలకూ అన్యాయం

రాయదుర్గంటౌన్: కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకూ అన్యాయం జరిగిందని వైఎస్సార్‌సీపీ నాయకులు విమర్శించారు. సోమవారం పట్టణంలోని 17, 18 వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వార్డు కౌన్సిలర్లు తాళ సాబిరాబీ, ఐనాపురం మంజునాథ, పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నేతల ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొరాళ్ల శివకుమార్, కౌన్సిలర్లు శారదాదేవి, పొరాళ్ల గోవిందరాజులు, ఫక్రుద్దీన్, పైతోట సంజీవప్ప, కోఆప్షన్ సభ్యుడు శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్లు రఘురాం, చుంచుల నాగప్ప, వార్డు ఇన్‌చార్జ్‌లు తాళ బషీర్ అహ్మద్, గౌని శ్రీరామిరెడ్డి, గోనబావి నిజాముద్దీన్, రామాంజనేయులు, ప్రచార కార్యదర్శి తిప్పేస్వామి, కొలిమిఆనంద్, బడిగే బషీర్, ఆదం, అజయ్‌యాదవ్, జాకీర్, సత్తార్ పాల్గొన్నారు.

'అన్నదాత పోరు' పోస్టర్లు విడుదల



శెట్టూరులో పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు



గుమ్మఘట్టలో పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం



కుందుర్పిలో పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు



కళ్యాణదుర్గంలో పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

కళ్యాణదుర్గం (కంబదూరు): యూరియా, రైతుల సమస్యలపై వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఈనెల 9న నిర్వహించనున్న అన్నదాత పోరు ర్యాలీ పోస్టర్లను వైఎస్సార్‌సీపీ నాయకులు విడుదల చేశారు. కంబదూరులోని డాక్టర్ వైఎస్సార్ విగ్రహం ఎదుట సోమవారం పార్టీ రూరల్, పట్టణ కన్వీనర్లు గొల్ల హనుమంతరాయుడు, వడ్డే వెంకటప్ప పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించారు. పార్టీ బూత్ వింగ్ జిల్లా కార్యదర్శి నీలి శంకరప్ప, ఎంపీపీ భీమేష్, వైస్ ఎంపీపీ సోమశేఖర్, సర్పంచులు అమర్, తిప్పన్న, ఆర్టీఐ యాక్ట్ విభాగం తాలూకా అధ్యక్షుడు కిరణ్, ఎంపీటీసీ మల్లేశు, కోఆప్షన్ ఫయాజ్, పార్టీ ఉపాధ్యక్షుడు వెంకటేశులు, ప్రధాన కార్యదర్శి మల్లారి వెంకటేశులు, నాయకులు చంద్ర, మారుతి, రామస్వామి, విల్సన్, రాజు, ముత్యాలప్ప పాల్గొన్నారు.

కూడేరు: ఈనెల 9న అనంతపురంలో జరిగే అన్నదాత పోరును విజయవంతం చేయాలని పార్టీ రైతు విభాగం మండల అధ్యక్షుడు జల్లిపల్లి సిద్దారెడ్డి, మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి కోరారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో అన్నదాత పోరు పోస్టర్లను విడుదల చేశారు. అనంతపురంలోని ఆర్ట్స్ కాలేజీ దగ్గరికి ఉదయం 10 గంటలకి రావాలని తెలిపారు. పార్టీ నేతలు రంగారెడ్డి, తిమ్మారెడ్డి, వడ్డే గంగాధర్, బండారు ఎర్రిస్వామి, దేవేంద్ర, హరినాథ్ రెడ్డి, రామదుర్గం కిష్టప్ప, నాగేశ్వర్ రెడ్డి, ముక్కా వెంకటేష్, రాచన్న గౌడు, పుల్లన్న, సంజీవ రాయుడు, మర్రిస్వామి, సిద్దూ తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: కళ్యాణదుర్గం ఆర్‌డీఓ కార్యాలయం వద్ద మంగళవారం చేపట్టనున్న అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని మండల కన్వీనర్ చిన్న మచ్చన్న సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కళ్యాణదుర్గం ఆర్‌డీఓ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం 10 గంటల నుంచి జరిగే కార్యక్రమానికి రైతులు, పార్టీ శ్రేణులు తరలిరావాలన్నారు.

బొమ్మనహాళ్: కళ్యాణదుర్గంలో 9న జరగనున్న అన్నదాత పోరులో పార్టీ నేతలు, రైతులు, కార్యకర్తలు, నాయకులు ,అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని మండల కన్వీనర్ రామాంజనేయులు సోమవారం ఓ ప్రకటనలో కోరారు.

గుమ్మఘట్ట: కళ్యాణదుర్గంలో ఈనెల 9న నిర్వహించనున్న అన్నదాత పోరు పోస్టర్లను వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతారెడ్డి ఆధ్వర్యంలో విడుదల చేశారు. సర్పంచులు రమేష్, ఎంపీటీసీ గోవిందు, నాయకులు గోనబావి ప్రతాప్‌రెడ్డి, కృష్ణమీనన్, రాఘవేంద్రరెడ్డి, ఖాజాహుస్సేన్, అనంతరెడ్డి, హేమారెడ్డి, రాజేష్ వీరారెడ్డి, ఎల్లప్ప, చన్న మల్లప్ప, సురేష్, ఎర్రిస్వా మి, గోనబావి సత్తి, రాజేష్, మహేంద్ర, రుద్ర పాల్గొన్నారు.

శెట్టూరు: మండల కేంద్రంలో అన్నదాత పోరు పోస్టర్లను మండల కన్వీనర్ ఎమ్మెస్ రాయుడు, ఎంపీపీ సోమనాథరెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి సోమవారం విడుదల చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, అనుబంధ కమిటీ నాయకులు తిప్పేస్వామి, శ్యామ్, మహాబలి, రామాంజనేయులు, మిద్దె సుధాకర్, గ్రామ అధ్యక్షుడు నాగేంద్ర, నాయకులు వీరభద్రప్ప, జీవన్‌గోపాల్ రెడ్డి, లింగప్ప, బాలు, రఫీ, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

కుందుర్పిలో పోస్టర్ల విడుదల

కుందుర్పి: కళ్యాణదుర్గం ఆర్డీఓ కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించనున్న అన్నదాత పోరు కార్యక్రమ పోస్టర్లను వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ హనుమంతరాయుడు ఆధ్వర్యంలో సోమవారం విడుదల చేశారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి సర్పంచులు రామూర్తి, వన్నూరురెడ్డి, వైస్ ఎంపీపీ భీమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుబంధ కమిటీల్లో పలువురికి చోటు

బెళుగుప్ప: వైఎస్సార్‌సీపీ అనుబంధ కమిటీల్లో మండలంలోని పలువురికి చోటు కల్పిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు ఇచ్చింది. మహిళా విభాగం అధ్యక్షురాలుగా పాటిల్ శిల్ప, వైస్ ప్రెసిడెంట్‌లుగా ఉమాదేవి, యశోదమ్మ, జనరల్ సెక్రటరీలుగా వరలక్ష్మి, నాగవేణి, మన్నే సుజాతమ్మ, సెక్రటరీలుగా వరలక్ష్మి, బి.మహాలక్ష్మి, ముంతాజ్, వి.లక్ష్మీదేవి, నాగమ్మ, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగాజానకి బాయి, ఎల్లమ్మ, ముత్యాలమ్మ, గీతమ్మ, లక్ష్మీదేవి, నాగరత్నమ్మ, హేమలతకు కమిటీలో చోటు కల్పించారు.

మైనార్టీ విభాగం: మండల అధ్యక్షుడిగా జి.చిన్న మస్తాన్ వలీ, వైస్ ప్రెసిడెంట్‌లుగా చాంద్ బాషా, ఎస్.బాష, జనరల్ సెక్రటరీలుగా కుళ్లాయి స్వామి, ఖాసింవలీ, మౌలాలి, సెక్రటరీలుగా జలీల్, శర్మస్‌వలీ, డీ.కుళ్లాయిస్వామి, సిద్దయ్య, ఇమ్రాన్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా పెద్ద తిప్పేస్వామి, ఇమామ్‌సాబ్, చిన్న దస్తగిరి, నూర్ మహమ్మద్, చిన్న లాల్‌స్వామి, ఖాసింపీరాను ఎంపిక చేశారు.

పంచాయతీరాజ్ విభాగం: మండల ప్రెసిడెంట్‌గా సీ.ఎర్రిస్వామి, వైస్ ప్రెసిడెంట్‌లుగా రామిరెడ్డి, ప్రసాద్, జనరల్ సెక్రటరీలుగా కేశవరెడ్డి, పుష్పావతి, రత్నమ్మ, సెక్రటరీలుగా మారుతీ రెడ్డి, ఉమాపతి, శంకర్‌రెడ్డి, రోజా, బాబునాయక్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా పెద్దన్న, నాగమణి, వీరబొమ్మన్న, సాలిబాయి, ప్రకాశ్‌రెడ్డి, పురుషోత్తం, పెద్దన్నను ఎంపిక చేశారు.

సంక్షిప్త సమాచారం

ఉలిగన్నకు ఆర్థిక సహాయం అందించాలి

విడపనకల్లు: విడపనకల్లులో వినాయక నిమజ్జన సమయంలో బీసీ వర్గానికి చెందిన వారు సింగాడి ఉలిగన్నపై దాడి చేశారని, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అతనికి ఆర్థికసాయం అందించాలని గుంతకల్లు డివిజన్ ఎస్సీ,ఎస్టీ మానటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ హరిప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన చికిత్స పొందుతున్న ఉలిగనన్న పరామర్శించారు.

విద్యార్థిని చికిత్సకు ఆర్థికసాయం

శెట్టూరు: బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీప్రియ అనే విద్యార్థినికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ ఆర్థిక సాయం సోమవారం అందించారు. ఐదుకల్లు పాఠశాలలో 15 రోజులుగా గైర్హాజరైన విద్యార్థి శ్రీప్రియ వివరాలు ఎంఈఓ శ్రీధర్ ఆరా తీయగా, విద్యార్థినికి బ్రెయిన్‌స్ట్రోక్ వచ్చి బెంగళూరు సెయింట్ జాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోందని తెలిసింది. దీంతో విషయాన్ని బద్దేనాయక్‌కు తెలియజేయగా, ఆయన స్పందించారు. విద్యార్థిని తల్లిదండ్రులతో మాట్లాడి రూ. 20 వేలు ఫోన్‌పే ద్వారా పంపారు.

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

గుమ్మఘట్ట: పేదలకు సకాలంలో వైద్య సేవలు అందించాలని ప్రోగ్రామం ఆఫీసర్ అనుపమ జేమ్స్ ఆదేశించారు. సోమవారం స్థానిక పీహెచ్‌సీని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు తనిఖీ చేశారు. సాసా (ఎస్ఎస్) ప్రోగ్రామ్స్ విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు రమేష్, సందేశ్, రాంకిశోర్, సూపర్‌వైజర్ ఆదిబయమ్మ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతి

గుమ్మఘట్ట: ఇద్దరు పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతి లభించింది. తాళ్లకెర, గుమ్మఘట్ట పంచాయతీ కార్యదర్శులు కొల్లప్ప, జగదీష్‌కు గ్రేడ్-4 నుంచి గ్రేడ్-3గా పదోన్నతి లభించింది. కొల్లప్పను శింగనమల మండలం తరిమెలకు, జగదీష్‌ను శెట్టూరు మండలం ములకలేడుకు బదిలీ చేశారు.

పీఎం సురక్షా బీమా యోజనతో ఆర్థిక భద్రత

కూడేరు: ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన వ్యక్తిగత ప్రమాద బీమా పథకంతో ఆర్థిక భద్రత లభిస్తుందని కూడేరు ఏపీజీబీ మేనేజర్ రవికుమార్ అన్నారు. సోమవారం మండలంలోని కరుట్లపల్లి, తిమ్మాపురం గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఎల్‌డీఎం నరేష్ రెడ్డి, ఆర్ఎం శ్రీదేవి ఆదేశాల మేరకు 'జన సురక్షా ప్రచార ' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీరాములు, సోషల్ సెక్యూరిటీ స్కీమ్ కోఆర్డినేటర్ వరలక్ష్మీ, వెలుగు యానిమేటర్లు నందిని, సౌజన్య, వీఓ ఈసీ సభ్యులు, సిబ్బంది నిర్మల పాల్గొన్నారు.


మెటీరియల్ పంపిణీ

గుమ్మఘట్ట: విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధించాలని ఎంఈఓ-1 సోమశేఖర్ తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న 56 పాఠశాలల్లోని విద్యార్థులకు వేర్వేరుగా తరల్ మెటీరియల్ పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను,వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ -2 రామచంద్రప్ప, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆటోలు ఢీ.. ఐదుగురికి గాయాలు

ఉరవకొండ రూరల్: మండలంలోని పెద్ద కౌకుంట్ల సమీపంలో సోమవారం రెండు ఆటోలు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో సూరి అనే వ్యక్తికి కాలు విరిగింది. మరో నలుగురికి గాయాలయ్యాయి. కౌకుంట్ల నుంచి ఉరవకొండ వైపు వస్తున్న ఆటోను కణేకల్లు నుంచి కౌకుంట్లకు వెళ్తున్న ఆటో ఎదురెదురుగా వస్తూ ఢీ కొన్నాయి. స్థానికులు గాయపడిన వారిని కౌకుంట్ల పీహెచ్‌సీకి తరలించారు. సూరిని వైద్యులు మెరుగైన చికిత్స కోసం అనంతపురం రెఫర్ చేశారు.

భర్త నుంచి కుమారుడిని ఇప్పించండి



కర్నూలు కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న డోన్‌కు చెందిన పూజిత

కర్నూలు సెంట్రల్: కుమారుడిని ఏడేళ్ల నుంచి తనకు కాకుండా చేసిన భర్త సురేష్‌బాబుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డోన్‌కు చెందిన పూజిత, ఆమె కుమార్తె రమ్య కర్నూలు కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగింది. వారికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా సంఘం మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా పూజిత మాట్లాడుతూ.. తనకు కల్యాణదుర్గానికి చెందిన ఎం.సురేష్‌బాబుతో 2016లో పెళ్లి అయిందని, తన భర్త గుంతకల్లు రైల్వేలో ఎస్‌బీ ఎస్ఐగా పనిచేస్తున్నారన్నారు. తమ కాపురం ఐదేళ్ల పాటు పచ్చగా సాగిందని, కూతురు, కుమారుడు పుట్టారన్నారు. అయితే భర్త వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని 2021లో తనతో విడిపోయాడన్నారు. ఆ సమయంలో మూడేళ్ల వయసున్న కుమారుడు ఉజ్వల్‌ను తీసుకెళ్లాడని, ఇప్పటి వరకు కుమారుడిని చూపడం లేదన్నారు. కుమారుడిని తనకు అప్పగించాలని గుత్తి కోర్టు ఆదేశాలిచ్చినా పోలీసులు అమలు చేయడంలేదని, తనకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఆమె కోరారు.

ఆర్డీటీని పరిరక్షించాలి



ర్యాలీ చేస్తున్న ఆర్డీటీ పరిరక్షణ కమిటీ సభ్యులు

విడపనకల్లు: గడేకల్లులో ఆర్డీటీ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సేవ్ ఆర్డీటీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయాలని ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆర్డీటీని పరిరక్షించాలని తీర్మానం లెటర్‌ను కలెక్టర్‌కు పంపుతున్నట్లు సర్పంచు తెలిపారు. సర్పంచు సుశీల, ఉమాశంకర్, ఎంపీటీసీ ఓబులేసు, ఆర్డీటీ మహిళా సంఘాలు, సీడీసీ సభ్యులు, లబ్ధిదారులు ర్యాలీలో పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో పుస్తకాల పంపిణీ



అనాథాశ్రమంలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉరవకొండ: కూడేరు మండలం ఎంపీఆర్ డ్యాంకు చెందిన బీఎస్ఎఫ్ వీరజవాన్ నారాయణస్వామి జ్ఞాపకార్థం ఉరవకొండలోని చిన్నపిల్లల అనాథాశ్రమంలో అన్నదానం, పుస్తకాలు, క్రీడా సామగ్రి సోమవారం పంపిణీ చేశారు. నారాయణస్వామి 2003లో వెస్ట్ బెంగాల్‌లో విధుల్లో ఉండగా రైఫిల్ మిస్ ఫైర్ కావడంతో మృతి చెందాడు.

హామీ నిలబెట్టుకో బాబూ..



కణేకల్లులో రిలే దీక్షలు చేస్తున్న సీపీఐ నాయకులు

కణేకల్లు: చంద్రబాబూ.. ఇళ్ల స్థలాల హామీ నిలబెట్టుకోవాలని కణేకల్లు మండల సీపీఐ కార్యదర్శి గౌస్‌పీరా, సహాయ కార్యదర్శి మాల్యం సర్మస్‌వలీ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకులు రిలేనిరాహార దీక్ష చేశారు. ఈసందర్భంగా గౌస్‌పీరా, సర్మస్‌వలీ మాట్లాడుతూ పేదలు ఇళ్లు లేవని బాధపడొద్దని అధికారంలోకి రాగానే మూడు సెంట్ల స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు మంజూరు చేస్తానని చంద్రబాబు హామీచ్చారన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి హనుమేష్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మండల అధ్యక్షురాలు హసీనాబీ, కార్యదర్శి అబిదాబీ, రైతు సంఘం నాయకులు దాదాపీర్ పాల్గొన్నారు.

యూరియా అందించడంలో విఫలం



తహసీల్దార్ మునివేలుకు వినతి పత్రం అందిస్తున్న సీపీఐ నాయకులు

బొమ్మనహాళ్: రైతులకు సరిపడా యూరియా అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ తాలుకా కార్యదర్శి నాగార్జున తెలిపారు. సోమవారం సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో యూరియా పంపిణీపై తహసీల్దార్ మునివేలుకు వినతి పత్రం అందజేశారు.తాలుకా కార్యదర్శి నరసింహులు, నాయకులు తేజ, రామాంజనేయు లు, కృష్ణయ్య, నరసింహులు, మంజునాథ్, మల్లయ్య పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలని సీపీఐ నియోజవర్గం కార్యదర్శి గోపాల్ కోరారు. సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ భాస్కర్‌కు వినతి పత్రం అందించారు. సీపీఐ నేత గోపాల్ మాట్లాడుతూ, రైతులకు సకాలంలో యూరియా, ఎరువులు సరఫర చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు.

విడపనకల్లు: ప్రభుత్వం రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని సీపీఐ నాయకులు చంద్రా యుడు ఇన్‌చార్జ్ తహసీల్దార్ ఉమారాణికి సోమవారం వినతిపత్రం అందించారు. నాయకులు మాట్లాడుతూ మండలానికి అరకొరగా యూరియా వచ్చినా రైతులకు అందలేదన్నారు. బ్లాక్‌లో అమ్ముకుంటున్నారన్నారు. యూరియా లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.

కుందుర్పి: మండల కేంద్రంలో రైతు సమస్యలపై సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలియజేశారు. రామస్వామి ఆలయం నుంచి ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. సీపీఐ సహాయ కార్యదర్శి గోపాల్, మండల కార్యదర్శి శివలింగప్ప, పట్టణ కార్యదర్శి శామ్యూల్, సీనియర్ నాయకులు హరిదాసు, రఘువీరా, మధు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.